# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 208 | గురువారం 19-12-2024 | పేజీలు : 8 | వెల-6







# కర్నూలు పర్యటనలో జగన్

**వైసీపీ నేత సురేంద్ర రెడ్డి కుమార్తె రిసెప్షన్ కు హాజరైన జగన్**

**నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ అధినేత**

**కర్నూలు నుంచి తాడేపల్లికి వెళ్లనున్న జగన్**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ మధ్యాహ్నం కర్నూలులో పర్యటించారు. కర్నూలు లోని జీఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేంద్ర రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజం యర్యారు. ఈ సందరరేగా నూతన వధూవరులు డాక్టర్ చతుర, డాక్టర్ నిఖిల్ లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా కన్వెన్షన్ సెంటర్ వద్దకు పెద్ద సంఖ్యలో వైసీపీ అభిమానులు చేరుకున్నారు. అందరికీ అభివాదం చేస్తూ ఆయన ముందుకు సాగారు. బెంగళూరులో ఉన్న జగన్ ప్రత్యేక హెలికాప్టర్ లో కర్నూలుకు చేరుకు న్నారు. కర్నూలు నుంచి ఆయన తాడేపల్లికి వెళ్లారు. తాడేపల్లిలో కీలక వైసీపీ నేతలతో ఆయన భేటీ అవుతారు.




## కేటీఆర్ అరెస్టుపై కవ్విస్తున్న బీఆర్ఎస్ పార్టీ

పుష్ప–3 రేంజ్‌లో మైలేజ్ వస్తుందని ఆశలు

నేనే డబ్బులివ్వమన్నానని కేటీఆర్ స్టేట్మెంట్

జైలుకు పంపితే ట్రిమ్ అయి వస్తానని వ్యాఖ్య

అరెస్టయితే అదృష్టవంతుడే అంటున్న గులాబీ లీడర్లు

ఏసీబీకి పంపిన సర్కారు.. నోటీసులపై ఉత్కంఠ

ఫార్ములా ఈ రేస్ కేసులో కొత్త కోణం

**అసెంబ్లీలో చర్చ పెట్టండి**

ఫార్ములా ఈ కేసులో నిరాధార ఆరోపణలు

సీఎం ఆఫీసు నుంచి రకరకాల లీకులా..?

ఆ ఒప్పందమంతా పారదర్శకమే

సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ

తెలంగాణ పల్లె వెలుగు

ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారం.. కేటీఆర్ పై కేసు.. అరెస్టు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే మీడియాలో మైలేజ్ వస్తుందని, ప్రజల్లో సింపథీ పెరుగుతుందని బీఆర్ఎస్ లీడర్లు గట్టిగా నమ్ముతున్నారని తెలుస్తోంది.

# ఇదేం పద్ధతి ఎమ్మెల్యే గారూ..

## కన్నెర్రజేస్తున్న టీడీపీ శ్రేణులు..

**ఆయనో మోనార్క్. తన నియోజకవర్గాన్ని ఓ ప్రత్యేక సామ్రాజ్యంగా భావిస్తారు. అక్కడ తాను చెప్పిందే వేదం..చేసిందే శాసనం అన్నట్లుగా వ్యవహరిస్తారు. అధికారులు చేయాల్సిన పనులనూ తానే చేసేస్తారు. తనకు ఎదురు చెబితే సొంత పార్టీ ప్రజాప్రతినిధి అయినా.. మీడియా ప్రతినిధులైనా సామాజిక మాధ్యమాలే వేదికగా విరుచుకుపడతారు. ఆయనే తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.**

కొలికపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి తన వివాదాస్పద వ్యవహార శైలితో టీడీపీకి ఇబ్బందులు తీసుకొస్తూనే ఉన్నారు. ఈ ఏడాది జూలైలో ఎ.కొండూరు మండలం కంభంపాడులో వైసీపీ నాయకుడు పంచాయతీ స్థలం ఆక్రమించి, భవనం నిర్మిస్తున్నాడంటూ ఆ భవనం వద్దకు వెళ్లి దాన్ని పడగొట్టాల్సిందేనంటూ ఆందోళనకు దిగారు. ఉన్నపళంగా భవనాన్ని పడగొట్ట లేమని, ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పినా ఆయన ససేమిరా అంటూ అక్కడే భైఠాయించారు.

-మిగతా2లో



# నాగబాబు మంత్రి పదవిపై సస్పెన్స్..!

నాగబాబు మంత్రి పదవిపై సస్పెన్స్ కొనసాగుతోంది. నాగబాబును క్యాబినెట్ లోకి తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే, ఆయన ప్రమాణస్వీకారానికి ఆలస్యం అయ్యే అవకాశం ఉందని సమాచారం. ముందుగా నాగబాబును ఎమ్మెల్సీగా చేసిన తర్వాతే మంత్రిగా చేయాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

-మిగతా2లో



## జమిలి ఎన్నికలపై జేపీసీ..

## కమిటీలో ప్రియాంకగాంధీకి చోటు

**31 మంది సభ్యులతో జేపీసీ వేసిన కేంద్రం**

**21 మంది లోక్ సభ సభ్యులు,**

**10 మంది రాజ్యసభ సభ్యులు**

**కమిటీలో సీఎం రమేశ్, బాలశౌరి, అనురాగ్ ఠాకూర్**



జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని ఏర్పాటు చేసింది. వివిధ పార్టీలకు చెందిన 31 మందితో జేపీసీని ఏర్పాటు చేసింది. ఇందులో 21 మంది లోక్ సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. జేపీసీలో తెలుగు రాష్ట్రాల నుంచి సీఎం రమేశ్, వల్లభనేని బాలశౌరి ఉన్నారు. ఇటీవలే వయనాడ్ లోక్ సభ నుంచి గెలిచిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జమిలి కోసం సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లుల పరిశీలన కోసం కేంద్రం జేపీసీని వేసింది.

-మిగతా2లో



# జల్ జీవన్ మిషన్‌లో గత వైసీపీ ప్రభుత్వం

# రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది..

**విజయవాడలో జల్ జీవన్ మిషన్ పై వర్క్ షాప్**

**జల్ జీవన్ మిషన్ ను బలోపేతం చేస్తామన్న పవన్**

**ప్రతి ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందించడమే మిషన్ లక్ష్యమని వ్యాఖ్య**

-మిగతా2లో

గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్ లో గత ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విజయ వాడ లో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యం లో జల్ జీవన్ మిషన్ అమలు పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో పవన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## జమిలి ఎన్నికల బిల్లు పరిశీలనకు జేపీసీ ఎందుకు? అసలు ఈ కమిటీ ఏం చేస్తుంది?

**కమిటీలో గరిష'ంగా 31 మంది సభ్యులకు అవకాశం**

**ఎంపీల సంఖ్య ఆధారంగా అన్ని రాజకీయ పార్టీలకు కమిటీలో ప్రాతినిధ్యం**

**కమిటీలో చోటు దక్కని ఎంపీలు, న్యాయ, రాజ్యాంగ నిపుణుల నుంచి అభిప్రాయాల సేకరణ**

**సాధారణ పౌరుల స్పందనలు కూడా తెలుసుకోనున్న కమిటీ**

**అన్ని వివరాలు పరిశీలించి క్లాజులవారీగా లోక్‌సభకు రిపోర్ట్ ఇవ్వనున్న జేపీసీ**

పార్లమెంట్, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన జమిలి ఎన్నికల బిల్లులను కేంద్ర ప్రభుత్వం నిన్న (మంగళవారం) లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించిన

2లో



## ఇదేం పద్ధతి ఎమ్మెల్యే గారూ..

ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కావడంతో టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీనివాస్‌ను పిలిపించుకుని మందలించారు. ఆ తర్వాత కూడా ఆయన తీరు మారలేదు. పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారంటూ సొంత పార్టీ ప్రజాప్రతినిధిని అందరి ముందు దూషించడమే కాకుండా 'గుడ్డలూడదీసి తంతా' అని బెదిరించడంతో ఆ ప్రజాప్రతినిధి సతీమణి మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ వివాదం కూడా రాష్ట్ర స్థాయిలో సంచలనం రేకెత్తించింది.

తిరువూరు నియోజకవర్గంలో కొందరు తెలంగాణ ప్రాంత వ్యక్తులు అక్రమంగా మట్టి తరలిస్తుండటంపై పత్రికల్లో కథనాలు రావడంతో మీడియా ప్రతినిధులపైనా సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే తీరుతో విసిగిపోయిన నియోజకవర్గ టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పార్టీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆయనపై ఫిర్యాదు చేశారు. దీంతో పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పారు. అప్పటి నుంచి సంయమనంతో ఉన్న ఎమ్మెల్యే మంగళవారం ఒక్కసారిగా తన ప్రతాపాన్ని మళ్లీ ప్రదర్శించారు.

**దగ్గరుండి షాపులకు తాళాలు..**

మంగళవారం ఉదయం మద్యం షాపుల వద్దకు వెళ్లి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారంటూ దగ్గరుండి షాపు నిర్వాహకులతోనే ఆయా షాపులకు తాళాలు వేయించారు. ఎవ్వరైనా షాపు తీస్తే ఊరుకునే ప్రశ్నే లేదని హుకుం జారీ చేశారు. పట్టణంలో ఉన్న షాపుల్ని పట్టణ శివారులో ఏర్పాటు చేసుకోవాలని, బెల్టుషాపులు 24 గంటల్లో తొలగించాలని, లేదంటే తానే ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతాననడం.. షాపు వాళ్లను బెదిరించి దారిలోకి తెచ్చుకునేందుకే అని టీడీపీ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు.

**నిర్వహణే కష్టంగా ఉంటే..**

నియోజకవర్గం పరిధిలో మొత్తం 16 మద్యం షాపులకుగాను తిరువూరు పట్టణంలో 4, రూరల్‌లో 2, గంపలగూడెంలో 4, ఎ.కొండూరులో 2, విస్సన్నపేటలో 4 బ్రాంది షాపులు ఉన్నాయి. ప్రస్తుతం షాపుల నిర్వహణనే కష్టసాధ్యంగా మారిందని, పెద్దగా గిట్టుబాటు కావడం లేదని మద్యం షాపుల యజమానులు గగ్గోలు పెడుతుంటే వారిని వేధించడం ఎంత వరకు సబబని టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపులు నిర్వహించే వారిలో ఎక్కువ శాతం కూటమి నాయకులే ఉన్నారని, అలాంటిది వారిపై వేధింపులకు దిగడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం షాపుల నిర్వహణలో లోపాలు ఉంటే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించాల్సిన ఎమ్మెల్యేనే ఇలా షాపులు మూయిస్తూ దాదాగిరి చేయడం ఏమిటనే చర్చ నడుస్తోంది. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రభుత్వం నుంచి షాపులు పాడుకుని అప్పులు చేసి చాలా మంది ఈ వ్యాపారంలోకి దిగామని, తమను ఎమ్మెల్యే స్వప్రయోజనాల కోసం ఇలా వేధించడం సరికాదని ఓ మద్యం దుకాణం యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

## జమిలి ఎన్నికల బిల్లు పరిశీలనకు జేపీసీ ఎందుకు? అసలు ఈ కమిటీ ఏం చేస్తుంది?

ఈ ప్రతిపాదిత '129 సవరణ చట్టం-బిల్లు', కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణ బిల్లుల విస్తృత పరిశీలన కోసం 'సంయుక్త పార్లమెంటరీ కమిటీ'కి (జేపీసీ) పంపుతూ లోక్‌సభ నిర?యించింది. అయితే, జేపీసీని ఎలా ఏర్పాటు చేస్తారు? ఈ కమిటీ ఏం చేస్తుంది? అనే అంశాలు **ఆసక్తికరంగా మారాయి.**

పార్లమెంట్‌లో ఉన్న ఎంపీల సంఖ్య ఆధారంగా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన చట్టసభ్యులను కమిటీలోకి తీసుకుంటారు. రాజ్యసభ సభ్యులు కూడా కమిటీలో ఉంటారు. అత్యధిక సంఖ్యలో ఎంపీలను కలిగివున్న పార్టీకి కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగిస్తారు. ప్రస్తుతం ఆ అవకాశం బీజేపీకి దక్కనుంది. అంతేకాదు, కమిటీలో ఎక్కువ మంది సభ్యులకు కూడా ఆ పార్టీకి చెందిన వారే ఉండనున్నారు.

**జేపీసీలో గరిష‌ంగా 31 మంది సభ్యులు** ఉండవచ్చు. ఈ కమిటీ కాల వ్యవధి 90 రోజులుగా ఉంటుంది. అవసరమైతే ఆ తర్వాత గడువును పొడిగించేందుకు అవకాశం ఉంటుంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మరో 48 గంటల్లోనే జేపీసీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే శు క్రవారంతో (డిసెంబర్ 20) పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిసిపోనున్నాయి. ఈ లోగా కమిటీని ఏర్పాటు చేయకపోతే బిల్లు మురిగిపోతుంది. అలా జరిగితే తదుపరి పార్లమెంట్ సెషన్‌లో బిల్లుని తిరిగి ప్రవేశపెట్టాల్సి ఉంటుంది.

**జేపీసీ ఏం చేస్తుంది?**

కమిటీలో భాగంగా లేని ఎంపీలు, మాజీ జడ్జిలు, లాయర్లు వంటి ఇతర న్యాయ, రాజ్యాంగ నిపుణులతో పాటు సంబంధిత భాగస్వాములతో జేపీసీ సభ్యులు 'విస్తృత సంప్రదింపులు' జరుపుతారు. బిల్లు చట్టంగా మారితే ఎన్నికలు నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్ మాజీ సభ్యులను కూడా సంప్రదించి అభిప్రాయాలు తీసుకుంటారు. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లను కూడా సంప్రదించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక సాధారణ జనాల నుంచి అభిప్రాయాలు తీసుకుంటారు. ఈ సమాచారాన్ని సేకరించిన తర్వాత క్షుణ?ంగా పరిశీలన చేసి క్లాజులవారీగా లోక్‌సభకు నివేదికను సమర్పించనుంది.

# ఏపీలో పెట్టుబడులదారుల కోసం కొత్త విధానం

**అమరావతి, డిసెంబర్ 18:** వచ్చిన పెట్టుబడుల ఫలాలు సకాలంలో అందేలా ఏపీలో వినూత్న విధానం అమలులోకి తీసుకురానున్నట్లు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ (%ూౌ జూ చీఱతీఖఎ ఎబఘుతీ జూతీఖఝఱ%) తెలిపారు. రాష్ట్రంలో ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌తో నిరంతర పర్యవేక్షణ, సకాలంలో పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఎస్ఐపీసీ ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్‌పై పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ చర్యలపై బుధవారం సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని శాఖలకు జిల్లా స్థాయిలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నోడల్ అధికారిగా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు.

యూనిట్లు ఏర్పాటుకు పెట్టుబడుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహం, ఎగుమతుల కమిటీ (%ఙ×జుూజ%)చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పరిశ్రమ ఏర్పాటులో డీపీఆర్ స్థాయి నుంచి యూనిట్ గ్రౌండింగ్ అయ్యే వరకూ ట్రాకర్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. దీని కోసం ఎస్ఐపీసీ ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ కింద ఇకపై ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ తీసుకొస్తామన్నారు. ఒక సమర్థవంతమైన డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా రాష్ట్రంలో ఏర్పాటవుతున్న ప్రాజెక్ట్‌లను ట్రాక్ చేయడపమే ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.



**కీలక నియామకంపై మోదీతో రాహుల్, ఖర్గే భేటీ**

ఇన్వెస్టర్లు ప్రాజెక్టల పురోగతి చెక్ చేయడానికి ఇన్వెస్టర్లు లాగిన్ అయి పరిశీలించు కోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ ఏర్పాటులో బాటిల్ నెక్స్ గుర్తించి సకాంలో పరిష్కరించేందుకు, ప్రభుత్వాలకు డేటా ఆధారిత సమాచారం ఇకపై అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్రంలో ఐఅండ్ఐ, ఐటీ అండ్ సి, పుడ్ ప్రాసెసింగ్, నెడ్ క్యాప్ తదితర 14 విభాగాలకు చెందిన లైన్ డిపార్టుమెంట్లు ఈ ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. వారానికి ఒకసారి దీనిపై నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు కూడా ఎప్పటికప్పుడు ఈట్రాకర్ డాష్ బోర్డును మానిటర్ చేయాలని అధికారులకు సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.




## 100 శాతం లక్ష్యాన్ని సాధించాలి

**మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబరు 18** ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సకాలంలో రుణాలు అందజేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులతో రైతులకు పంట రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు, మహిళా శక్తి యూనిట్ల రుణాలపై నిర్వహించిన డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024-25 సంవత్సరానికి రెండో త్రైమాసం సెప్టెంబరు చివరి నాటికి 45.78 శాతం రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకం కింద వచ్చిన దరఖాస్తులు ఎక్కువగా తిరస్కరణకు గురవుతున్నాయని, వీటిని కేసు వారిగా పరిష్కరించి రుణం మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద బ్యాంక్ రుణం, బ్యాంక్ లింకేజీ ద్వారా అందించే రుణ సహాయాన్ని విడివిడిగా అందజేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే పెండింగ్ యూనిట్లకు రుణ సహాయాన్ని వేగవంతం చేయాలన్నారు. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ధ్వారా మేకలు, గొర్రెలు, కోళ్లు, పందుల పెంపకం యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న వారికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. నాబార్డ్ డీఎం షన్ముఖ చారి మాట్లాడుతూ వ్యవసాయ మౌలిక వసతుల రుణం కింద రూ.63 కోట్లకు గాను రూ.56 కోట్ల రుణం అందించినట్లు తెలిపారు. ఇంటర్ నెట్ సౌకర్యం లేని ప్రాంతాల్లో బ్యాంకర్లు ప్రతిపాదనలు పంపిస్తే వి.శాట్ పరికరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డైరీ సహకార సంఘాలు డీసీసీబీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే మైక్రో ఏటీఎం లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్‌బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారి ప్రుద్వి మాట్లాడుతూ బ్యాంకర్లు వాడకుండా ఉన్న బ్యాంక్ అకౌంట్లను కేవైసీ, ఈ కేవైసీ చేసి తిరిగి వాడుకలోకి తీసుకరావాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, ఎల్‌డీఎం భాస్కర్ పాల్గొన్నారు.

**సీఎస్‌సీ సెంటర్ ఏర్పాట్లపై పోస్టర్ ఆవిష్కరణ**

జిల్లాలో 100 మోడల్ సీఎస్‌సీ, ఐసీటీ కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలో 25 మంది మహిళా పొదుపు సంఘాల మహిళలను గుర్తించడం జరిగిందని, వీరికి పీఎంఈజీపీ ద్వారా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారు. మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసందిస్తూ 100 మంది నిరుద్యోగులకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్‌డీఎం కాల్వ భాస్కర్, స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ బేతోజు హరిక ృష? కుమార్, సీఎస్‌సీ జిల్లా మేనేజర్ అనిల్ పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలపై జేపీసీ..
## కమిటీలో ప్రియాంకగాంధీకి చోటు

జేపీసీలో లోక్ సభ నుంచి ఉన్న 21 మంది సభ్యుల్లో... పీపీ చౌదరి, సీఎం రమేశ్, బన్సూరి స్వరాజ్, పరుషోత్తంభాయ్ రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష?దయాల్ రామ్, భర్తృహరి మహ్తాబ్, సంబిత్ పాత్రా, అనిల్ బలూని, విష? దత్త శర్మ, ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారి, సుఖ్‌దేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కల్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, జీఎం హరీశ్ బాలయోగి, సుప్రియా సూలే, శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, చందన్ చౌహాన్, బాలశౌరి వల్లభనేని ఉన్నారు. రాజ్యసభ నుంచి పది మంది సభ్యుల పేర్లను ప్రతిపాదించారు.

## జల్ జీవన్ మిషన్ లో గత వైసీపీ ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది: పవన్ కల్యాణ్

జల్ జీవన్ మిషన్ ను మరింత బలోపేతం చేస్తామని పవన్ తెలిపారు. నీటి సమస్యతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారని... ఈ సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యతగా తీసుకోవాలని చెప్పారు. జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకుని జల్ శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ నిరంతరం పరిశుభ్రమైన నీటిని అందించాలనే ఆకాంక్షతో జల్ జీవన్ మిషన్ ప్రారంభమయిందని చెప్పారు. ప్రతి మనిషికి రోజుకు సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్టు చెప్పారు.

## నాగబాబు మంత్రి పదవిపై సస్పెన్స్..!

దీనికి కారణం కూటమిలో మంత్రి పదవిపైన అత్యధిక మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆశలు పెట్టుకోవడమే. చాలామంది మంత్రి పదవిని ఆశిస్తుండటంతో నాగబాబును ఎమ్మెల్సీగా చేయకుండానే మంత్రిని చేస్తే కొంత అసంతృప్తి రావొచ్చని అధిష్టానం భావిస్తోంది. కూటమిలో బీజేపీ తమకు ఒకే ఒక్క మంత్రి పదవి ఇచ్చారనే అసంత దీనికి తోడు జనసేనకు పెద్ద పీట వేస్తున్నారనే అభిప్రాయం కూడా ఉంది. ఇక త్వరలో ఏపీ శాసన మండలిలో నాలుగైదు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అవుతాయి. వచ్చే ఏడాది మార్చి 30 తర్వాత 4 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయి. ఇందులో ఒక దాన్ని నాగబాబుకు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఆ విధంగా నాగబాబు ఏప్రిల్ లో ఎమ్మెల్సీ అయితే కొత్త తెలుగు సంవత్సరం ఉగాది వేళ మంత్రిగా నాగబాబు ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందంటున్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కుటుంబానికి ఆసరా



**మహానంది డిసెంబరు18 పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కుటుంబానికి కొండంత ఆసరా అని తెలుగుదేశం పార్టీ ఏమార్పిస్ నాయకులు మధు అన్నారు. బుధవారం శ్రీశైల నియోజకవర్గం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని 223 బూత్ లో పార్టీ సభ్యత్వంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకురాలు శశికళా కొండారెడ్డి, మహేశ్వర రెడ్డి ల ఆదేశాల మేరకు సభ్యత్వకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లేని కాలనిలో తప్పని సరిగా విద్యుత్ సౌకర్యం ఉండేలా చర్యలు.

**పల్లె వెలుగు/ చాగలమర్రి న్యూస్ :**

మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో స్థానిక చాగలమ్మ గుడి ఎదురుగా ఉన్న కాలనీలో కాలని వాసులు కరెంటు లేక అంధకారంలో ఉండడంతో అది గమనించిన రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , నాలుగవ ఎంపిటిసి ఇన్చార్జి జెట్టి నాగరాజు లు ఆ కాలనీకి వెళ్లి అక్కడ నివసిస్తున్న వారిని అడిగి వివరాలు తెలుసుకొని అంధకారం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు చేపడతామని కాలని వాసులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# మీ కోసం ఆదివాసీలు నిర్వాసితులు కావాలా?

భారతసైన్యాలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లా, మాడ్ (ప్రభుత్వం, మీడియా 'అబూజ్' మాడ్ అనడం పట్ల మాకు అంగీకారం లేదు) ప్రాంతాన్ని తమ బలగాల సైనిక శిక్షణ కోసం కైవసం చేసుకోవడానికి ఎడతెరిపి లేకుండా ప్రయత్నిస్తున్నాయి. భారత సైన్యాలు కోరుతున్న ప్రాంతం దాదాపు 55 వేల హెక్టార్ల అటవీ, జనావాస, పంట భూముల ప్రాంతం (1,34,778 ఎకరాలు). ఇది మాడ్ నడిగడ్డన సోన్‌పూర్ నుంచి గార్ప మధ్య గల ప్రాంతం. వారు నిర్దిష్టంగా కోరుతున్న ప్రాంతం అదే అయినప్పటికీ దానికి అనేక రెట్లకు పైగా గ్రామ పంచాయతీల పరిధిలోని భూభాగాన్ని ఖాళీ చేయించడానికి ఆగమేఘాల మీద సర్వే పనులు జరుగుతున్నాయి. 72 గ్రామాలు ఖాళీ చేయాలనే తాఖీదులు చేరుతున్నాయి. ఈ ప్రాంతంలోని ప్రజలకు దూరంగా ఎక్కడో పునరావాసం కల్పిస్తామని అంటున్నారు. కానీ, మాడ్ కొండలలోని బాధిత ప్రజలు మాత్రం తమ అడవులను, భూములను వదలడానికి సిద్ధంగా లేరు. వారు ఇప్పటికే సంబంధిత అధికారులకు విన్నపాలను వినిపించుకుంటున్నారు. కానీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు ఎంతమాత్రం సిద్ధంగా లేవని వాటి వైఖరి తెలుపుతోంది.

2024 జనవరి నుంచి మొదలై మాడ్‌తో సహా యావత్ దండకారణ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌లో భాగంగా సైనిక దాడులతో రక్తసిక్తమవుతున్న అడవుల నుంచి ప్రజలను ఖాళీ చేయించే చర్యలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాయపూర్‌లో జరిపిన ఏడు మావోయిస్టు ఉద్యమ రాష్ట్రాల పోలీసు అధికారుల సమావేశం నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. దేశంలో మావోయిస్టులను, మావోయిజాన్ని 2026 మార్చ్ నాటికి అంతమొందిస్తామని ఆ సమావేశం ప్రకటించింది. అందుకోసం ప్రస్తుత కగార్ దాడులను రెట్టింపు వేగంతో, తీవ్రతతో కొనసాగించాలనీ నిర?యించింది. ఈ దాడులను 'మాడ్ బచావో' కేంపెయిన్ పేరుతో కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. వారి లక్ష్యాన్ని చేరడానికి మాడ్ కొండలలో భారత సైన్యాల శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, మాడ్ ప్రాంతం నుంచి ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించే చర్యలను చేపడుతున్నారు. తిరిగి మూడేళ్లకు మీ ప్రాంతాలకు మీరు చేరుకుంటారనీ ప్రజలను మభ్యపెడుతున్నారు. భారత సైన్యాలు మావోయిస్టు ఆపరేషన్‌లలో పాల్గొనవని కేంద్ర హోంమంత్రి బుకాయిస్తున్నారు కానీ, ఇప్పటికే అనేక సంవత్సరాలుగా వేరు వేరు రూపాలలో భారత సైన్యాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లలో పాల్గొంటున్న విషయం బహిరంగ రహస్యమే.

కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం వివిధ ప్రాజెక్టుల పేరుతో దేశంలో నిర్వాసితులైన వారిలో ఆదివాసీలే అధిక సంఖ్యలో ఉన్నారు. దండకారణ్యంలో 1970లలో చేపట్టిన కిరండాల్ తవ్వకాలతో పెద్ద ఎత్తున ఆదివాసీలు నిర్వాసితులయ్యారు. ఇంచుమించు అదే సమయంలో మార్దూంలో అత్యంత రహస్యంగా భారత రక్షణరంగ యూనిట్‌ను నిర్మించినపుడు ఆదివాసీలు నిర్వాసితులయ్యారు. 1980ల నాటికి మాడ్ కొండలపై నుండి ఆదివాసీలను మైదాన ప్రాంతాలకు తరమడానికి అన్ని సన్నాహాలు జరిగాయి. అడవుల నుంచి మనుషులను తరిమివేసి పులులను పెంచి పోషించే ప్రభుత్వ విధానాలతో 1980లలోనే వర్తమాన బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ఏరియా నుంచి పదుల గ్రామాలను ఖాళీ చేయించ పూనుకున్న పరిస్థితులలో ఆదివాసీలు సంఘటితంగా దానిని ఎదుర్కొన్నారు. తిరిగి ఇపుడు వారికి తమ గ్రామాలను ఖాళీ చేయాలనే ఆదేశాలు జారీ అయ్యాయి.



గత నాలుగేళ్ల నుంచి అనేక కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం వేగంగా కొనసాగిస్తున్న గనుల తవ్వకాలతో బ ృహత్ బస్తర్‌లో, గడ్‌చిరోలీలో కాలుష్యం ప్రబలుతూ ప్రజల పంట భూములు వల్లకాడై పోతున్నాయి. జనావాసాలు నివాసయోగ్యం కాకుండా పోతున్నాయి. పచ్చని అడవులు నాశనమవుతున్నాయి. 2030 నాటికి గడ్‌చిరోలీ జిల్లాను పారిశ్రామిక జిల్లాగా మారుస్తామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే ప్రకటించాడు. ఈ పరిణామాలతో ఈ ప్రాంతాలలోని ఆదివాసీలు ఏ పట్టణాలకో, ఏ నగరాలకో, ఏ మురికివాడల జీవితాలకో బలి కానున్నారు. చాలా బాధాకరమైన విషయం ఏమంటే, ఈ ప్రాంతాలలోని ఆదివాసీ తెగలు భారత రాజ్యాంగం ప్రకారం అంతరించిపోతున్న తెగల జాబితా లోకి వస్తారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ఆదివాసీల జీవితాన్ని పణంగా పెడుతూ వారి అస్తిత్వాన్నే ధ్వంసం చేస్తున్నారు.

గతంలో ఫాసిస్ట్ సల్వాజుడుం సమయంలో సుక్మా, దంతెవాడ, బీజాపూర్ జిల్లాల్లోని వేలాదిమంది ప్రజలను తమ అడవుల నుంచి, గ్రామాల నుంచి తరిమి 'సహాయశిబిరాల' పేరుతో రోడ్డుపక్కన నిర్మించిన 'షెల్టర్'లలోకి తరలించారు. ఆ షెల్టర్లన్నీ నరక కూపాలే. వాస్తవంగా అవన్నీ కాన్‌సెంట్రేషన్ క్యాంపులే. అక్కడ ప్రజలకు ఎలాంటి అవకాశాలు ఉండవు. మహిళల జీవితాలలో కనీస భద్రత కరువైంది. అడవులలో స్వేఛగా తిరుగుతూ తమ దైనందిన అవసరాలను తీర్చుకునే ఆదివాసీలకు 'సహాయ శిబిరాల' జీవితాలు మ ృత్యు కుహరాల్లాంటివే. బలవంతంగా ఆ శిబిరాలకు తరలించబడిన ప్రజలు అక్కడ ఉండలేక వివిధ రూపాలలో తిరిగి తమ అడవులకు, గ్రామాలకు చేరుకున్నారు. వారికి విప్లవోద్యమంతో సహా అనేకమంది ప్రజాస్వామికవాదులు, ఆదివాసీ శ్రేయోభిలాషులు సహకరించారు.

"1950లో భారతదేశ ప్రజాస్వామ్యానికి నైతిక పునాది అయిన భారత రాజ్యాంగాన్ని పార్లమెంటు ఆమోదించిన రోజు నిజానికి ఆదివాసులకు దురద ృష్టకరమైన రోజు. రాజ్యాంగం వలస విధానాన్నే స్థిరీకరిస్తూ ఆదివాసుల నివాస ప్రాంతాలకు రాజ్యం సంరక్షకురాలిగా ఉంటుందని తేల్చింది. ఉన్నట్టుండి మొత్తం ఆదివాసీ సమూహాలన్నింటినీ వాళ్ల సొంత నేల మీదే పరాయివాళ్లను చేసింది. అటవీ ఉత్పత్తుల మీద వారి సంప్రదాయ హక్కును నిరాకరించి వారి జీవన విధానాన్నే నేరమయం చేసింది. ఓటుహక్కుకు బదులుగా, వాళ్ల జీవించే హక్కును, ఆత్మగౌరవాన్ని లాగేసుకుంది" %--% అని అరుంధతీరాయ్ 'వాకింగ్ విత్ కామ్రేడ్స్' పుస్తకంలో సరిగ్గా వ్యాఖ్యానించారు.

ప్రస్తుతం మాడ్ కొండలలోని ప్రజలు కోరుతున్నదేమిటి? వారు తమ 'కొండలను ఖాళీ చేయం' అంటున్నారు. వారు తమ భూములను వదలం అంటున్నారు. తమ అడవులను కాపాడుకోవాలంటున్నారు. ప్రక ృతి వనరులను దేశం కోసం, ప్రజల కోసం, భవిష్యత్ తరాల కోసం నిలుపుకోవాలంటున్నారు. మాడ్ కొండలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన అన్ని చర్యలను తక్షణం నిలిపివేయాలని కోరుతున్నారు. మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లలో భారత సైన్యాలు పాల్గొంటాయా, లేదా అనేది వేరే విషయం. దానితో, ఈ అంశాన్ని ముడిపెట్టడం ప్రభుత్వాల మోసకారి విధానమే అవుతుంది.

మధ్య భారత అడవులలో భారత సైన్యాల శిక్షణా శిబిరం ఏర్పాటును ఒక దీరెద ృష్టితో వ్యూహాత్మక పథకంతో రూపొందిస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన పాలకవర్గాలు దానినుంచి బయటపడడానికి ఒకవైపు దేశంలోని విశాలమైన అడవులలోని విలువైన సంపదలను తరలించుకుపోవడానికి పూనుకుంటూనే, అందుకు వ్యతిరేకంగా ప్రబలుతున్న ప్రజా నిరసనను నిర్దాక్షిణ్యంగా అణచివేయడంలో భాగంగా ముందునుంచే భారత సైన్యాలకు గెరిల్లా యుద్ధ తంత్రంలో శిక్షణను అందిస్తున్నారు. అనేక దేశాలలో ప్రజలు సంక్షోభాలకు వ్యతిరేకంగా వెల్లువెత్తుతున్నారు. వర్తమాన పరిస్థితులలో అలాంటి వెల్లువ భారతదేశంలో కూడా సంభవించడానికి పూర్తి అవకాశాలున్నాయని గ్రహించే ఇలాంటి ముందస్తు చర్యలకు దిగుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో, దేశంలోని సమస్త ప్రగతిశీల శక్తులు, విద్యార్థి, మేధావి, కార్మిక, కర్షక శక్తులు, రచయితలు, కళాకారులు మాడ్ ప్రజల న్యాయమైన అస్తిత్వ సమస్యను సమర్థిస్తూ వారికి అండగా నిలువాలనీ, మాడ్ కొండలలో భారత సైన్యాల శిక్షణా శిబిరాన్ని రద్దు చేయడానికి ఉద్యమించాలనీ మా విన్నపం.

# దమ్ముంటే ఫార్ముల ఈ-రేస్‌పై సభలో చర్చ పెట్టండి

**ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ జరపాలన్న సీఎం**
**తెలంగాణకు మంచి జరగాలనే ఈ-రేసింగ్ నిర్వహించినట్లు వెల్లడి**
**రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం**

ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంపై ఈ శాసనసభలోనే చర్చ జరపాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లేఖ రాశారు. దమ్ముంటే చర్చ పెట్టాలని తాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ మేరకు ఆయన సీఎంకు రాసిన లేఖను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, అసెంబ్లీలో చర్చ జరిగితే నిజానిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఈ వ్యవహారంలో గత కొన్ని నెలలుగా తనపై, గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం, నేతలు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు.

ఈ-రేస్ వ్యవహారంపై ఇటీవలి కేబినెట్ సమావేశంలోనూ సుదీరె చర్చ సాగినట్లు మీడియా కథనాలు వచ్చాయని, కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం తెలిపారంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మీడియాకు లీకులు వచ్చాయని తెలిపారు. ఈ అంశంపై కేబినెట్‌లో చర్చించడం కంటే శాసనసభ వేదికగా నాలుగు కోట్ల మంది ప్రజలకు తెలిసేలా చర్చ జరిగితే బాగుంటుందన్నారు.

తెలంగాణకు, హైదరాబాద్‌కు మంచి జరగాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా రేస్ నిర్వహించాలని భావించిందని, 2023లో రేస్‌ను విజయవంతంగా నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నట్లు తెలిపారు. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.700 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు నీల్సన్ సంస్థ నివేదిక కూడా తెలిపిందని ఆ లేఖలో గుర్తు చేశారు. ఈసారి కూడా ఈ రేస్ జరగాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందన్నారు. పైగా ప్రభుత్వం తమపై దుష్ప్రచారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో చర్చిస్తే




అన్ని విషయాలను వివరంగా చెబుతామన్నారు.

రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి... ఏదో జరిగిందనే అపోహలు స ృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫార్ములా ఈ-రేస్ పూర్తిగా పారదర్శకంగానే జరిగిందని తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర ప్రజలకు నిజానిజాలు తెలుసుకునే హక్కు ఉందని, శాసనసభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అంశంపై సభలో చర్చ జరగాలని కోరుతూ తమ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్‌కు లేఖ కూడా ఇచ్చారని సీఎంకు రాసిన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

## ముంబై తీరంలో ఘోర పడవ ప్రమాదం... 66 మందిని రక్షించిన రెస్క్యూ టీం

**ఒకరి మృతి, గల్లంతైన వారి కోసం గాలిస్తున్న సిబ్బంది**
**గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా గుహలకు వెళుతుండగా ప్రమాదం**
**చిన్న బోటు ఢీకొనడంతో పడవకు ప్రమాదం**




ముంబై తీరంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మ ృతి చెందగా, పడవలోని మరో 66 మందిని రక్షించినట్లు పోలీసులు తెలిపారు. మరికొందరి ఆచూకీ లభ్యం కాలేదని, వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. సమాచారం రాగానే ఇండియన్ కోస్ట్ గార్డ్స్ రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది.

గేట్ వే ఆఫ్ ఇండియా నుంచి ఎలిఫెంటా గుహలకు ప్రయాణికులతో వెళుతున్న 'నీల్ కమల్' పడవ మునిగిపోయింది. ఓ చిన్న బోటు దానిని ఢీకొట్టడంతో ప్రమాదానికి గురైంది. 11 నేవీ పడవలతో సహా తీర ప్రాంత దళాలకు చెందిన మూడు పడవలు, నాలుగు హెలికాప్టర్లు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాద సమయంలో ఈ పడవలో 70 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు.

## లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్

**మరో 24 మంది నిందితులకు కూడా బెయిల్**
**సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించిన నాంపల్లి కోర్టు**
**ఏ-2 నిందితుడు సురేశ్‌కు బెయిల్ నిరాకరణ**




వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో అరెస్టైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. లగచర్ల కేసులో నరేందర్ రెడ్డి ఏ1 నిందితుడిగా ఉన్నారు. పట్నం నరేందర్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఈ రోజు బెయిల్ మంజూరు చేసింది. అతనితో పాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న 24 మందికి కూడా కోర్టు బెయిల్ ఇచ్చింది.

పట్నం నరేందర్ రెడ్డి రూ.50 వేల పూచీకత్తును సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మిగతా రైతులు రూ.20 వేల వ్యక్తిగత పూచీకత్తును సమర్పించాలని తెలిపింది. ఈ కేసులో ఏ-2 నిందితుడిగా ఉన్న సురేశ్‌కు మాత్రం నాంపల్లి కోర్టు బెయిల్‌ను నిరాకరించింది.

## మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీశారు: రేవంత్ రెడ్డి

**అదానీ అవినీతిపై మోదీ ఎందుకు మాట్లాడటం లేదన్న రేవంత్**
**అదానీపై విచారణ జరిపించాలని డిమాండ్**
**భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శ**




ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 75 ఏళ్లుగా దేశ ప్రతిష‌ను కాంగ్రెస్ పార్టీ పెంపొందించిందని... మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీసేశారని విమర్శించారు. అదానీ అవినీతిని మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజ్ భవన్ సమీపంలో సీఎం భైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందరరేగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

దేశ పరువు మంటకలిపిన అదానీపై విచారణ జరపాలని రేవంత్ డిమాండ్ చేశారు. భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని... చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్బీఐ నివేదించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలకు పూనుకుందని చెప్పారు.

అదానీ అవినీతిపై చర్చించేందుకు, జేపీసీ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని... అలా చేస్తే అదానీ జైలుకు వెళ్లడం ఖాయమని రేవంత్ అన్నారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ నేతలు లొంగిపోయారని... అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. అదానీ అవినీతిపై జేపీసీ కోసం సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామని అన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు వీ. యేసు రత్నం**




**కొత్తపల్లి: డిసెంబర్ 18 పల్లె వెలుగు** మండలంలోని ముసలమడుగు గ్రామం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శీలం దేవదాస్ అక్రమ సస్పెన్షన్ ఎత్తివేసి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం డిమాండ్ చేశారు. బుధవారం నాడు గ్రామీణ ఉపాధి హామీఫీల్డ్ అసిస్టెంట్ లపై అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలని. రాజకీయ వేధింపులు ఆపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లో యూనియన్( సిఐటియు ) ఆధ్వర్యంలో కొత్తపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసు రత్నం, గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎన్ సంపత్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే చిరు ఉద్యోగులపై ఎలాంటి వేధింపులు ఉండవని ఏ ఒక్క ఉద్యోగిని తొలగించబోమని వారికి అండగా ఉంటామని చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశారు. అధికారులకు వచ్చాక గ్రామాల్లో స్థానిక టిడిపి నాయకులుఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ను తొలగించి తమకు అనుకూలమైన వారి నీ నియమించుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు గ్రామంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఒకే పార్టీలో ఉంటారని గ్యారెంటీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు ఒకవైపు పార్టీ అధినేత ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు గారు ఏ ఒక్క చిరు ఉద్యోగి ని తొలగించమని చెబుతుంటే గ్రామాల్లో ఉన్న నాయకులు ఆయన మాటల్ని లెక్కచేయడం లేదు ఇలాంటి ఆయారాం గాయారాం లాంటి నాయకులు నమ్మి చిరు ఉద్యోగులను తొలగిస్తే భవిష్యత్తు ఉండదని చిరు ఉద్యోగులను వేధించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని హెచ్చరించారు చిన్న ఉద్యోగుల కడుపు కొట్టి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేస్తే వారికి అండగా సిఐటియు పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు కొత్తపల్లి మండలంలోని ముసలమడుగు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శీలం దేవదాసు గత పది సంవత్సరాలుగా ఎలాంటి అవినీతి ఆరోపణలు లేకుండా అధికారులకు ఉపాధి కూలీలకు అందుబాటులో ఉంటూ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కేవలం రాజకీయ ఒత్తిళ్లతో ఒక ఫేక్ అలిగేషన్ స ృష్టించి ఏకపక్షంగా విచారణ చేసి ఫీడ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేయడం సరైనది కాదన్నారు. అక్రమంగా సస్పెండ్ చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సస్పెండ్ ను ఎత్తివేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ ల పై రాజకీయ వేధింపులు ఆపాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున్న నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, నాయుడు, బ్రహ్మయ్య ఆచారి, అరుణ్, స్వాములు, ఎల్లా నాయుడు, రత్నాకర్, సురేష్, లచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నందన కిషోర్ జన్మదిన వేడుకలు.



**పల్లె వెలుగు డిసెంబర్.18** నంద్యాలజిల్లా మహానంది మండలం గోపవరం గ్రామంలో ని. చెవిటి, మూగ, మానసిక విద్యార్థిని విద్యార్థులకు గమతం. చిన్ననరసింహుడు వీరి ధర్మపత్ని అరుణకుమారి దంపతుల ముద్దుల కుమారుడు గమతం. లక్ష్మీ నందన కిషోర్ జన్మదినం సందరరేగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించారు. ఈసందరరేగా మానసిక వికలాంగుల టీచర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఏడవ సంవత్సరంలోనికి ప్రవేశిస్తున్న చిరంజీవి లక్ష్మీనందన కిషోర్ కు.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మానసిక విద్యార్థిని విద్యార్థులు, అంతేకాకుండా స్కూలు యజమాన్యం తరపున అన్నదానం చేయించిన గమతం. చిన్న నరసింహుడు వీరిధర్మపత్ని అరుణకుమారికి క ృతజ్ఞతలు తెలిపారు, ఈకార్యక్రమంలో లక్ష్మి నందన కిషోర్. నాయనమ్మ, తల్లిదండ్రులు చిన్ననరసింహుడు అరుణకుమారి. ఆంజనేయులు, మానసిక వికలాంగుల స్కూల్ టీచర్ మరియు మానసిక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## జిల్లా రిమ్స్ సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన :కలెక్టర్ డాక్టర్ శ్రీధర్







**కడప చీఫ్ బ్యూరో డిసెంబర్ 18 పల్లె వెలుగు** జిల్లా కేంద్రంలోని రిమ్స్ సర్వజన ఆసుపత్రిని బుధవారం ఉదయం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ తనిఖీ చేశారు అనంతరం ఐపి బ్లాకులో.. పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్అనంతరం ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించి.. అక్కడి మౌలిక వసతులైన ఎక్యూ్ఇ ఎమెంట్స్, సదుపాయాల గురించి హెచ్ఓడి, సూపరింటెండెంట్ లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు అడిగి .అనంతరం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బిల్డింగుకు వెళ్లి.. అక్కడి విభాగాలను పరిశీలించి సదుపాయలపైనా ఆరా తీశారు ఎకో, టుడి, స్కానింగ్ సెంటర్లతో పాటు కార్డియాలజీ, క్యాథల్యాబ్, ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్, పోస్ట్ ఓపి, రికవరీ వార్డు లను.పరిశీలించారు వైద్యులు, సిబ్బంది తో ఆయనమాట్లాడారుఅనంతరం సైకియాట్రిక్ హాస్పిటల్స్ బ్లాకులను తనిఖీ చేసి.. సంబందిత ల్యాబులు, పరికరాలు, డీ అడిక్షన్ వార్డు, సదుపా యాలను, అలాగే.. క్యాన్సర్ హాస్పిటల్ ను ఓపి, ఐపి లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పాల్గొన్న డిఎంహెచ్వో డాక్టర్ నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. బాలాంజనేయులు, ఏపీవీవీపీ జిల్లా కో ఆర్డినేటర్ డా. హిమదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, రిమ్స్ ప్రిన్సిపాల్ డా. సురేఖ, ఆర్ఎంఓ డా.శ్రీనివాసులు, డిప్యూటీ ఆర్ఎంవోలు డా. రాజేశ్వరి, డా.శ్రీధర్ తదితరులు.

## మైనారిటీల హక్కుల దినోత్సవం



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 18 . పల్లె వెలుగు** మైనారిటీల హక్కుల దినోత్సవం జానో జాగో కాంగ్రెస్ ఈ సందరరేగా కాంగ్రెస్ మస్తాన్ జానో జాగో సయ్యద్ మహబూబాషా మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ 18 డిసెంబర్ 1992న జాతీయ లేదా జాతి, మత మరియు భాషాపరమైన మైనారిటీలకు చెందిన వ్యక్తుల హక్కులపై ఒక ప్రకటనను ఆమోదించింది. అందుకే డిసెంబర్ 18 ని మైనారిటీ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు .

మైనారిటీల హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 18న జరుపుకుంటారు వారు తెలిపారు.

## విద్యుత్ కార్మికుల సర్వసభ్య సమావేశం



**డోన్ పల్లె వెలుగు డిసెంబర్ 18** తెలుగునాడు విద్యుత్ కార్మికుల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం డోన్ ఇండస్ట్రియల్ సబ్ స్టేషన్ నందు తెలుగునాడు విద్యుత్ కార్మికుల సర్వసభ్య సమావేశం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగన్న అధ్యక్షతన సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో డోన్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నుకొనబడినది. ప్రెసిడెంట్ రవీంద్ర వరప్రసాద్, సెక్రటరీగా నాగచంద్రుడు, వైస్ ప్రెసిడెంట్ గా వెంకటరాముడు, ట్రెజరర్ గా రంగస్వామి, జాయింట్ సెక్రటరీగా మధు ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గోవింద నాయక్, బ్రహ్మానంద రెడ్డి,చంద్ర,సిబ్బంది,కార్మికులు, మరియు షిఫ్ట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్లో 50% ఫీజు రాయితీ





జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్లో 50% ఫీజు రాయితీ కల్పిస్తూ.. ఆదేశాలు జారీ చేసిన సందరరేగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఝ్రాఖౌజీ%) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను, డీఈవో శామ్యూల్ ఫాల్ ను కలసి క ృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అలాగే ఈ సందరరేగా జిల్లాలో ఇంటి స్థలాలు లేని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు త్వరగా ఇచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ఇస్తామని సానుకూలంగా చెప్పడం జరిగింది. కలెక్టర్, డీఈఓ ను కలిసిన వారిలో ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జి కొండప్ప, కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈఎన్ రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఆంధ్ర జ్యోతి డెస్క్ ఇన్చార్జి నవీన్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా నాయకులు మధుసూదన్ గౌడ్, హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శి అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, మధు, సబ్ ఎడిటర్స్ మనోహర్, తుంబల్, జిల్లా నాయకులు, మంజునాథ్ యాదవ్, నాగప్రసాద్ యాదవ్, మల్లికార్జున, లక్ష్మన్న, రంగా, గంగాధర్, ఓర్వకల్లు ఇంతియాజ్, వీడియో జర్నలిస్టు సూరి, చంద్ర శేఖర్, ఫోటో జర్నలిస్టు రఫీ, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా కళాశాల మైదానంలో వసతుల కల్పనకు చర్యలు



**కర్నూలు పల్లె వెలుగు** ...పాతబస్తీలోని ఉస్మానియా కళాశాల మైదానంలో వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం సంబంధింత కార్పొరేటర్లలతో కలిసి ఉస్మానియా కళాశాల మైదానాన్ని కమిషనర్ పరిశీలించారు. ప్రజల సౌకర్యార్థం మైదానంలో స్వఛతే పనులు చేపట్టాలని, వాకింగ్ ట్రాక్ నిర్మించాలని కార్పొరేటర్లు కోరారు. స్వఛతే పనులు వెంటనే చేపడతామని, వసతుల కల్పన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు యూనూస్, జుబేర్, పారిశుద్ధ్య తనిఖీదారుడు జిలాని తదితరులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ.



**నందికొట్కూరు డిసెంబర్ 18పల్లె వెలుగు** మండల పరిధిలోని బిజినవేముల, కొణిదెల గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న గోకులం మరియు కాట్లి షెడ్స్ నిర్మాణాలను బుధవారం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ సందర్శించి పరిశీలించారు. ఈ సందరరేగా గోకులం షెడ్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అలివేలమ్మ పాల్గొన్నారు.

## వరి మామిడి పంటలకు భీమా గడువు డిసెంబర్ 31.

**బేతంచెర్ల డిసెంబర్ 18(పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణం లోని రైతు సేవ కేంద్రం- 2 లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింద ని బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ బుధవారం నాడు తెలిపారు.ఈ కార్యక్రమం లో రైతులతో రబీ లో పంటల భీమా గురించి చర్చించడం జరిగింది.

రబీలో వరి పంటకు మరియు మామిడికి పంటల భీమా ప్రీమియం చెల్లించడానికి ఈ నెల 31 వ తేది వరకు సమయం ఉంది అని చెప్పడం జరిగింది.వరికి ఎకరాకు 126 రూపాయలు మరియు మామిడికి 2,250 రూపాయలు ఒక ఎకరాకు ప్రీమియం చెల్లించాలని రైతులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏఈవో లు మధు , మహమ్మద్ మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ లు కళ్యాణి, షజియ రైతులు పాల్గొన్నారు.




## వడ్డెర్ల అభ్యున్నతి కోసం కృషి చేస్తా



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 18 . పల్లె వెలుగు** నంద్యాల వడ్డెర్ల అభివ ృద్ధి చెందేలా క ృషి చేస్తా మని,ప్రభుత్వ పథకాలను ప్రతి వడ్డెర కుటుంబాల ప్రయత్నాలు చేస్తున్నామని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ బుధవారం సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఇంతవరకు వడ్డెర్ల కోసం కళ్యాణ మండపం లేదని అలాగే ఎంతోమంది వడ్డెర నిరుపేదలు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అలాంటి వారికి ఇల్లు ఇప్పిస్తాము నంద్యాల జిల్లాలో ప్రతి వడ్డెర ఇంటికి తిరిగి ఇండ్లు లేని ప్రతి వడ్డెర కుటుంబంతో ప్రతి గడపకు వచ్చి పెన్షన్లు ప్రభుత్వ పథకాలను చేరేలా క ృషి చేస్తానని అని అన్నారు.

# గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలి



**ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**పల్లె పండుగ లో భాగంగా నిర్మిస్తున్న రోడ్లు సంక్రాంతి లోపు పూర్తి కావాలి**
**ఎంఎస్ఎంఈ సర్వే వేగవంతం కావాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, పల్లె వెలుగు ....గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లోని ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయితీల లోని ఆస్తుల పరిరక్షణ, జిల్లా స్థాయి సమావేశం, ఉపాధి హామీ పథకం అమలు, పల్లె పండుగ – రోడ్ల నిర్మాణం, ఎంఎస్ఎంఈ సర్వే పురోగతి పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, స్థానిక సంస్థల అధికారులు, తహశీల్దార్ లు ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలలో ప్రభుత్వ భూములు, పోరంబోకు భూములు అన్నింటినీ ఆక్రమణలకు గురికాకుండా చూడాలన్నారు. 2011లో ఇచ్చిన జిఓ ప్రకారం గ్రామ పంచాయతీల్లో ఆస్తులకు సంబంధించి ఇన్వెన్టరీ రిజిష్టర్లు (ఎ,బి,సి) కచ్చితంగా నిర్వహించాల్సి ఉందన్నారు.. ఆ మేరకు రిజిష్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని డిఎల్ పివో లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్లు నిర్వహిస్తున్నామని, అప్డేట్ చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు..రెండు వారాల్లోపు రిజిష్టర్ లను పూర్తి వివరాలతో అప్డేట్ చేయాలని కలెక్టర్ డిఎల్ పీవోలను ఆదేశించారు. ఈ అంశాన్ని డిపిఓ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ ఆస్తులపై పంచాయతీ సెక్రటరీకి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు భూముల స్థితిగతులపై వెబ్ ల్యాండ్ లో పరిశీలించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పట్టణ ప్రాంతాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఆక్రమణలకు గురి కాకుండా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురి అయినప్పుడు పంచాయతీ సెక్రటరీ వెంటనే నోటీసు ఇవ్వాలని, సంబంధిత తహశీల్దార్ కూడా తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పోలీసు సహకారం తీసుకొని ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో స్మశాన భూములు, ఇరిగేషన్ కెనాల్స్ కూడా ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులు ఏవైనా ఉంటే సకాలంలో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం డిఎల్పిలు, ఈఓఆర్డిలతో మాట్లాడి గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ ఆస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఉపాధి హామీ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఉపాధి హామీ పథకం అమలులో పురోగతి చాలా తక్కువగా ఉందని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలాల్లో ఎంత మంది లేబర్ వస్తున్నారు ? రానున్న 3 నెలల్లో లక్ష్యాన్ని ఎలా సాధిస్తారు? ఎంపిడిఓలు రోజూ ఈ అంశంపై సమీక్ష చేస్తున్నారా అని కలెక్టర్ ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 90 శాతం లక్ష్యాన్ని సాధించాల్సి ఉండాల్సిందని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటేనే లక్ష్య సాధన సాధ్యమవుతుందని, కానీ అధికారులు ఆ విధంగా పనిచేయడం లేదని కలెక్టర్ పేర్కొన్నారు.

మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ఖాళీగా ఉంచకూడదని గత నాలుగు వారాల నుంచి చెప్తున్నప్పటికీ, ఇంకా ఆదోని, కొసిగి, కౌతాళం, పెద్దకడుబూరు, ఆలూరు, కృష్?గిరి, దేవనకొండ, తుగ్గలి మండలాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ లను ఖాళీగా ఉంచడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలు ఉపాధి కోసం ఎదురుచూస్తూ ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు నియమించకుండా ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ఎంపిడిఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్న మండలాల ఎంపిడిఓలకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ అదనపు పిడిని ఆదేశించారు.. వారంలోపు ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించుకోకపోతే సంబంధిత ఎంపీడీవోలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రోగ్రెస్ ఏ విధంగా సాధిస్తారు? ఇప్పటి నుంచి లేబర్ శాతాన్ని పెంచగలిగితేనే మార్చి నాటికి టార్గెట్ సాధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు..సి.బెలగల్ మండలంలో 84 శాతం పురోగతి సాధించగా ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, వెల్దుర్తి, ఓర్వకల్లు, కౌతాళం మండలాల్లో 60 శాతం కంటే తక్కువ శాతం కంటే తక్కువ ఎందుకు ఉందని కలెక్టర్ ఎంపిడిఓలను ప్రశ్నించారు.. అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ పనుల కల్పనలో పురోగతిలో చివర్లో ఉన్న సాధించిన ఐదు మండలాల ఎంపిడిఓలను ప్రతి శనివారం పిలిపించి వివరణ అడుగుతామని



కలెక్టర్ పేర్కొన్నారు. లక్ష్య సాధనకు వీలుగా మూడు రెట్లు పనులు శాంక్షన్ చేసుకోవాలన్నారు. ఎంపిడిఓలు సాఫ్ట్వేర్ లో వర్క్ ఐడి జనరేషన్, మస్టర్స్ అప్లోడేషన్ పై అవగాహన పెంచుకోవాలని, అందువల్ల ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండదన్నారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ కు సంబంధించి మండలంలోని గ్రామాల్లో జరిగిన ప్లాంటేషన్ పనులను ఎంపిడిఓలు, ఎపిఓ, ఎపిడి సర్టిఫై చేసిన తర్వాత మాత్రమే పేమెంట్ జనరేట్ చెయ్యాలని కలెక్టర్ స్పష్టం చేశారు..

పంచాయతీ పనులకు సంబంధించి 830 పనులు మంజూరు కాగా అందులో 581 పనులు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. ఇందులో మంత్రాలయం, ఆలూరు, పెద్దకడుబూరు, కొసిగి, కౌతాళం, చిప్పగిరి, కోడుమూరు, ఆస్పరి మండలాల్లో పనుల్లో పురోగతి లేదని, పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎంపిడిఓలు, పంచాయతీ రాజ్ ఎఈలను ఆదేశించారు.. ఎంపిడిఓలు ఎప్పటికపుడు పనులు జరుగుతున్న గ్రామాల్లో పర్యటించి రోడ్ల నిర్మాణపు పనులు సంక్రాంతి లోపు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ఎంఎస్ఎంఈ సర్వేకు సంబంధించి ప్రభుత్వం చాలా ప్రాముఖ్యత ఇస్తోందన్నారు. వీడియో కానారేన్స్ ద్వారా ఎంఎస్ఎంఈ సర్వే వేగవంతం చేయాలని ఎంపిడిఓలకు చెప్పినప్పటికీ, ఇంతవరకు 48 సచివాలయాల్లో సర్వే ఇంకా ఎందుకు మొదలు కా సంబంధిత ఎంపీడీవోలపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఆదోనిలో 9, గోనెగండ్లలో 4, కొసిగిలో 2, కౌతళంలో 2, పెద్దకడుబూరులో 12, ఎమ్మిగనూరులో 7, కృష్?గిరిలో 1, నందవరంలో 3, మంత్రాలయంలోని 4 సచివాలయాల్లో ఎంఎస్ఎంఈ సర్వే మొదలు కాలేదని, సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు.. ఫిబ్రవరి 1వ తేది నాటికి ఎంఎస్ఎంఈ సర్వేను కచ్చితంగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సర్వేకు సంబంధించి ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే జిల్లా పరిషత్ సీఈఓ, పరిశ్రమల శాఖ జిఎం దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.హుస్సేన్ పీరా, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ చంద్రారెడ్డి, గనుల శాఖ అధికారి రావిచంద్, డిపిఓ భాస్కర్, జలవనరుల శాఖ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు ధీటుగా 'బీసీ' సివిల్ సర్వీసెస్ కోచింగ్

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**
**బీసీ స్టడీ సర్కిల్ తో పాటు ఉచిత సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రం ప్రారంభించిన మంత్రి**
**తొలి విడతగా 110 మందికి శిక్షణ**
**ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పన**
**త్వరలో అమరావతిలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణంలి**
**5 ఎకరాల్లో 500ల మందికి శిక్షణ ఇచ్చేలా భవన నిర్మాణం : మంత్రి సవిత**



విజయవాడ చీఫ్ బ్యూరో డిసెంబర్ 18 పల్లె వెలుగు కార్పొరేట్ ఐఏఎస్ కోచింగ్ లకు ధీటుగా బీసీ యువతకు సివిల్ సర్వీసెస్ శిక్షణ ఇవ్వనున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. టీడీపీతోనే వెనుకబడి వర్గాల ప్రజలు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారని అన్నారు. బుధవారం విజయవాడ నగరం గొల్లపూడిలో తాత్కాలిక బీసీ స్టడీ సర్కిల్ భవనంతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ సెంటర్ ను ఎమ్మెల్యేలు వసంత కృష్? ప్రసాద్, కొలికిపూడి శ్రీనివాస్ తో కలిసి మంత్రి సవిత ప్రారంభించారు. ముందుగా మహాత్మా బాపూరావుపూలే విగ్రహానికి పూల మాటలు వేసి మంత్రి ప్రసంగించారు. అన్న ఎన్టీఆర్ బీసీల అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ స్థాపించారన్నారు. ఎన్టీఆర్ పుణ్యామాని బీసీలు రాజ్యాధికారంలో భాగస్వాములయ్యారన్నారు. టీడీపీ అందించిన ప్రోత్సాహంతో తన తండ్రి 14 శాఖలకు మంత్రిగా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ఎన్టీఆర్ సూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. పాలనలో తమలాంటి వారికి ప్రాధాన్యమిస్తూ, పదవులు కట్టబెట్టారన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీల కోసం రూ.39 వేల కోట్లకుపైగా బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నామన్నారు. దీనిలో భాగంగా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. అత్యధిక టీచర్ పోస్టులను బీసీ యువత సాధించాలనే లక్ష్యంతో ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

**అమరావతిలో శాశ్వత బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు**

యూపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లోనూ బీసీ యువత ఉత్తీర?త సాధించి, అత్యధిక మంది వెనుకబడిన తరగతి వారు ఐఏఎస్ లు కావాలన్నది సీఎం చంద్రబాబు ఆకాంక్షని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభించినట్లు మంత్రి సవిత తెలిపారు. 600 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి, అర్హత పరీక్ష నిర్వహించగా 110 మంది సివిల్ సర్వీసెస్ కోచింగ్ కు ఎంపికైనట్లు మంత్రి తెలిపారు. బీసీ-ఏ -17, బీసీ-బీ-24, బీసీ-సీ -2, బీసీ-డీ-18, బీసీ-ఈ-05, ఎస్సీ-20, ఎస్టీ-14, ఈడబ్ల్యూఎస్ కింద 10 మందిని ఎంపిక చేశారు. వారందరికీ రెసిడెన్షియల్ పద్ధతిలో భోజన, ఇతర వసతి సదుపాయాలు అందించనున్నామన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో శిక్షణా తరగతులు ప్రారంభించామన్నారు. వచ్చే శిక్షణ నాటికి అమరావతి రాజధానిలో ప్రాంతంలో 5 ఎకరాల విస్తీర?ంలో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నట్లు తెలిపారు. 500ల మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా ఈ భవన నిర్మాణం చేపట్టనున్నామని, రెండేళ్లలో ఈ భవనం అందుబాటులోకి తేనున్నామన్నారు. ఇప్పటికే డీపీఆర్ సిద్ధంచేశామని, సీఎం చంద్రబాబునాయుడు నుంచి అనుమతులు రాగానే నిర్మాణ పనులు చేపడతామని మంత్రి సవిత వెల్లడించారు.

**సీనియర్ ఐఏఎస్ లతో ప్రత్యేక క్లాసులుక్లాసులు**

దేశంలోనే ప్రముఖ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ లా ఎక్స్ లెన్స్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిషా?తులపైన అధ్యాపకులతో బీసీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. కోచింగ్ సెంటర్ లో తరగతి గదిలో పాటు డిజిటిల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్, రీడింగ్ రూమ్, డిస్కషన్ రూమ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. నిషా?తులైన అధ్యాపకులతో పాటు మెటిరీయల్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. తనవంతుగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మెటీరియల్ అందివ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సివిల్ సర్వీసెస్ శిక్షణివ్వడంలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారని, ఆయనతో కూడా వారినికో క్లాసులు ఇవ్వనున్నారని తెలిపారు. పలువురు సీనియర్ ఐఏఎస్ లతోనూ శిక్షణలో అభ్యర్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించనున్నామన్నారు. బీసీ యువత లక్ష్య సాధనే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ విజయమి మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ శిక్షణ సద్వినియోగం చేసుకుని, ప్రస్తుతం శిక్షణపొందుతున్న వంద మందీ ఐఏఎస్ లు విజయం సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలు బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, దేవేంద్రప్ప, రుద్రకోట సదాశివం, చిలకలపూడి పాపారావు, నందం అబద్ధయ్య, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, బీసీ సంఘ నాయకులు కేశన శంకరరావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనముగా సెమీ క్రిస్మస్ వేడుకలు

జూపాడుబంగ్లా డిసెంబర్ 18 పల్లె వెలుగు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాస్టర్ స్టీఫెన్ రాజు, డిప్యూటీ తహసిల్దార్ నాగన్న, ఏపీవో గౌరీ బాయ్ అంబమ్మ, గాంధీ, జయలక్ష్మి పాల్గొని కేక్ కట్ చేశారు. అలాగే క్యాండిల్స్ ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ స్టిఫెన్ రాజు మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు లోక రక్షకుడై లోకానికి వెలుగై ఉన్నాడని ఆయన జన్మదినాన్ని గుర్తు చేసుకుంటూ సెమీ క్రిస్మస్ ప్రార్థన నిర్వహించడం జరిగిందని లోకానికి నిజమైన రక్షకుడు ఏసుక్రీస్తు అని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది సీసీలు దేవ పాల్, బి. నాగేశ్వరరావు, కే .దన్ సింగ్ నాయక్ బి. నాగేశ్వరరావు, ఎఫ్ పి ఓ కోఆర్డినేటర్ ఎస్. కర్రెన్న, అకౌంటెంట్ ఎస్. కైరున్, బాలస్వామి, అకౌంటెంట్ రమేష్, వివో ఏలు తిమ్మరాజు, ఉమాదేవి, పార్వతి, రజియా, రంగమ్మ,లలిత, కృష్?వేణి, ఉపాధి పథకం సిబ్బంది ఇస్రాయిల్ రాజు, కంప్యూటర్ ఆపరేటర్ సువాసిని, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కుష్క హోటళ్లపై ఫుడ్ కంట్రోలర్ దాడులు






ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 18 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం ఉమ్మడి కర్నూల్ ,నంద్యాల జిల్లాల, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కె కూర్మా నాయకులు ఆళ్లగడ్డలో కుష్క హోటల్ పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కుష్క నాన్ వెజ్ చికెన్ హోటల్లో తనిఖీలు నిర్వహించి, అనుమానంతో చికెన్ కర్రీ చికెన్ రోస్ట్ శాంపుల్ తీసి పరీక్షల నిమిత్తం హైదరాబాద్ లేబరేటరీ కి పంపించడం జరుగుతుందని రిపోర్టు వచ్చిన తర్వాత వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# 30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి

## రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

రైతులు మామిడి నాణ్యత పెంచితే ఎయిర్ కార్గో సేవలు కూడా అందుబాటులోకి తెస్తాం-రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఏలూరు చీఫ్ బ్యూరో , డిసెంబర్, 18: నంది పత్రిక నూజివీడు మామిడి కి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ సౌకర్యాల ఏర్పాటుపై రైతులు, వ్యాపారస్తులు , అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట కు రైతులు కృషి చేయాలనీ మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మామిడి రైతుల ఆర్థికాభివృద్ధికి, పంటకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన "ఎయిర్ కార్గో" సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకమునకు పర్యావరణ అనుమతులు రావలసి ఉందని, వాటిని సాధించి త్వరలోనే ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను, ఫుడ్ పార్క్ ను నూజివీడు ప్రాంతంలో ఏర్పాటుచేసి, నూజివీడు ప్రాంతానికి బంగారు భవిష్యత్తును అందిస్తామని మంత్రి పార్థసారథి చెప్పారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు, ప్రతీ ఇంటిలోనూ ఒక పారిశ్రామికవేత్తను రూపొందించేలా నూతర పారిశ్రామిక విధానాన్ని



తీసుకువస్తామన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ వేసవి వస్తుందంటే నూజివీడు మామిడి ఎప్పుడు వస్తుందా ప్రజలందరూ ఎదురుచూస్తూ ఉంటారని, నూజివీడు మామిడి కి క్రేజ్ అటువంటిదన్నారు. అటువంటి నూజివీడు మామిడి పంట నాణ్యతలో ఇటీవల కొంత తగ్గుదల వస్తున్నదన్నారు. నూజివీడు మామిడి పంటలో కార్బన్, రసాయనిక ఎరువుల వినియోగాన్ని నివారించి నాణ్యతను పెంచేలా రైతులలో అవగాహన పెంచుతామన్నారు. నూజివీడు మామిడి రైతుల కోసం మార్కెట్ యార్డులో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ లావణ్యావేణి, ఈఈ శ్రీనివాసరావు, నూజివీడు ఆర్డీఓ ఎం. వాణి , ఉద్యానవన శాఖ అదనపు డైరెక్టర్ హరనాధరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మామిడి పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త సీతామహాలక్ష్మీ, ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు రైతులు, వ్యాపారాలు మార్కెట్ యార్డు లో మామిడి రైతులకు కల్పించిన సౌకర్యాలపై హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎపిడి.



**బేతంచెర్ల డిసెంబర్ 18 పల్లె వెలుగు** . బేతంచెర్ల మండలంలోని అంబాపురం మరియు ఆర్ఎస్ రంగాపురం గ్రామాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల దగ్గరకు బుధ వారం నాడు ఎపిడి నరసింహారెడ్డి వెళ్లారు. పనిచేయుకూలీల మస్టర్లను తనిఖీ చేశారు, అనంతరం ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకు 300 రూపాయలు కూలీ పడేటట్లు పనిచేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామాలకు మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని, ఉపాధి సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

## బైక్ పై వెళ్లే వారు తప్పక హెల్మెట్ ధరించాలి



**పాములపాడు, డిసెంబర్ 18 పల్లె వెలుగు** . : నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పాములపాడు బస్టాండ్ సమీపంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. పెండింగ్ చలానాను కొన్ని వాహనాలకు రికవరీ చేయడం జరిగింది. అలాగే వాహనలకు నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలకు చలానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ బాబు మాట్లాడుతూ బైక్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు షీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. బైక్ పై ప్రయాణించే ప్రతిసారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతూ ప్రాణాలు కోల్పోయిన వారు సంఖ్యలో రోజురోజుకు పెరిగిపోతోంది. బైక్ పై ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి. పోలీసులు వేసే జరిమానా నుంచి తప్పించుకోవటం కోసమో హెల్మెంట్ ధరించడం కాకుండా. భద్రత కోసం మన కుటుంబ సభ్యుల కోసం హెల్మెలేను తప్పనిసరిగా ధరించండి. లేనియెడల పోలీసులు భారీగా ఫైన్ విధించడంతోపాటు చట్ట ప్రకారం కఠిన మైన చర్యలు తీసు కుంటామని అన్నారు.

## పన్ను చెల్లింపులో జాప్యం చేయరాదు

### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ



**కర్నూలు పల్లె వెలుగు** .నగరపాలక సంస్థకు పన్నులు, అద్దె చెల్లింపుల విషయంలో జాప్యం చేయరాదని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? మున్సిపల్ దుకాణదారులకు సూచించారు. బుధవారం సి.క్యాంపు రైతు బజార్ వద్దనున్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను రెవెన్యూ విభాగం అధికారులతో కలిసి అదనపు కమిషనర్ పరిశీలించారు. పన్ను బకాయిలపై ఆరా తీశారు. అలాగే కాంప్లెక్స్‌కు సంబంధించి మురుగు కాలువలు, దుకాణదారుల మరమ్మత్తుకు సంబంధించి పలు సమస్యలను దుకాణదారులు, అదనపు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ హామీనిచ్చారు. అదేవిధంగా శ్రీ ప్రియ నగర్, రామ్ నగర్, అన్నయ్య నగర్ ప్రాంతాల్లో వి.ఎల్.టి. ధరకాస్తు ప్రదేశాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్.ఓ. జునైద్, ఆర్ఐలు భార్గవ్, రాజు, ప్రత్యేక అధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన




అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. గతంలో అనుమతులిచ్చి తర్వాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమమే అవుతాయని, కాబట్టి అనుమతులు రద్దైన నిర్మాణాలు ఉంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణించి కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా రాకముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ కూల్చబోమన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి





**- కలెక్టర్ కు విన్నవించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు**

**- జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడం పై కృతజ్ఞతలు తెలిపిన నేతలు**

**కర్నూలు, పల్లె వెలుగు ....** కర్నూలు జిల్లాలో వివిధ పేపర్లు, చానళ్ల లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ను ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జీ కొండప్ప, కే నాగరాజు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈఎన్ రాజు, కే శ్రీనివాస్ గౌడ్, ఆంధ్ర జ్యోతి డెస్క్ ఇన్చార్జి నవీన్ కుమార్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా నాయకులు మధుసూదన్ గౌడ్, హుస్సేన్, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శి అవినాష్ కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్ లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ.. ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను, డీఈవో శామ్యూల్. పాల్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 10 ఏళ్లకు పైగా జర్నలిస్టులుగా పని చేస్తున్నా.. చాలా మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కూడా లేవన్నారు. ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి తీరా ఎన్నికల సమయంలో హడా విడి చేసి చివరికి మొండి చెయ్యి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారి అలా కాకుండా మొదట్లోనే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, డీఈఓ శామ్యూల్ పాల్ ను శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కలెక్టర్, డీఈఓ ను కలిసిన వారిలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, మధు, సబ్ ఎడిటర్స్ మనోహర్, తుంబల్, జిల్లా నాయకులు, మంజునాథ్ యాదవ్, నాగప్రసాద్ యాదవ్, మల్లికార్జున, లక్ష్మన్న, రంగా, గంగాధర్, ఓర్వకల్లు ఇంతియాజ్, వీడియో జర్నలిస్టు సూరి, చంద్ర శేఖర్, ఫోటో జర్నలిస్టు రఫీ, శీను తదితరులు పాల్గొన్నారు.

## విష్ణుసేన ఆర్గనైజేషన్ తరపున మెడికల్ కాలేజీకి కుర్చీలు వితరణ

**కర్నూలు పల్లె వెలుగు** ..విష్ణుసేన ఆర్గనైజేషన్" మెడికల్ కాలేజీకి కుర్చీలు అందజేశారు. విషు? సేన సభ్యులు బుధవారం కర్నూల్ మెడికల్ కాలేజీలోని ఫోరెన్సిక్ విభాగానికి 20 కుర్చీలు రెండు ఆఫీస్ టేబుల్ లు వితరణ చేయడం జరిగింది. వీటిని హెచ్ ఓ డి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుదీర్ కు వారి విభాగం లో అందజేయడం జరిగింది.. వారిని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ మరియు ఫోరెన్సిక్ విభాగపు అధిపతి లు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విషు? సేన నాయకులు మాట్లాడుతూ విషు? సేన ఆర్గనైజేషన్ సమాజ సేవలో ముందుంటుందని అవకాశమున్న మేరకు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తుంటున్నమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ విభాగపు డాక్టర్లు డా.నాగార్జున, డా, హరీష్, డా.సాహిల్ ల్యాబ్ టెక్నీషియన్ వేణు మరియు వితరణ ఇచ్చిన ఇ.తాంద్ర పాడు తెలుగు శేషన్న, విషు? సేన నాయకులు వితరణ దాత ఇ.తాంద్ర పాడు తెలుగు శేషన్న, రసూల్ ఖాన్ రామాంజనేయులు ఈ తాంద్ర పాడు తెలుగు శేషన్న,కోడుమూరు ఐటిడిపి అధ్యక్షులు కృష? కర్నూలు మండల తెలుగు యువత అధ్యక్షులు సూర్యప్రకాష్ తదితరులు ఈ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## 500 లీటర్ల నాటుసారా బెల్లము ఊట, 20 లీటర్ల నాటు సారా ధ్వంసం.

### 10 లీటర్ల నాటుసారా స్వాధీనం, వ్యక్తి అరెస్ట్, కేసు నమోదు

### ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు

**నందికొట్కూర్ డిసెంబర్ 18పల్లె వెలుగు**

కర్నూలు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి ఆదేశాల మేరకు, జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ సూచనల మేరకు నందికొట్కూరు నిలిషికారి పేటలో బుధవారం ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్సై జఫ్రుల్లా తమ సిబ్బందితో ఆకస్మికంగా జరిపిన దాడులు జరిపారు. దాడుల్లో నాటుసారా అమ్ముతున్న, షికారి దుర్గ(29) వద్ద, 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని, సారా తయారీకి సిద్ధం చేసిన 500 లీటర్ల బెల్లము ఊట, 20 లీటర్ల నాటుసారా ధ్వంసం చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెల్లడించారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుళ్లు కుమారి, శంకర్ నాయక్, పద్మనాభం, కానిస్టేబుళ్లు శివన్న, సుధీర్ కుమార్ పాల్గొన్నారు.



# రుణాల మంజూరులో బ్యాంకర్లు మానవతా కోణంలో వ్యవహరించాలి

**బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, పల్లె వెలుగు** ..రుణాల మంజూరులో బ్యాంకర్లు మానవతా కోణం లో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్లకు సూచించారు...బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బ్యాంకర్లకు సంబంధించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (%ణజజ%)మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు రుణాల మంజూరును ప్రోత్సహించాలని బ్యాంకర్లకు సూచించారు..సంక్షేమ పథకాలతో పాటు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు ఇతరత్రా ఎన్నో అవకాశాలు ఉంటాయని, వాటి ద్వారా అవసరంలో ఉన్న పేదలకు రుణాలిచ్చి ఆదుకోవాలని కలెక్టర్ సూచించారు..

ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరు లో పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూకో బ్యాంక్, ధనలక్ష్మి బ్యాంక్, ఐడిబిఐ, కరూర్ వైశ్య బ్యాంక్, కో ఆపరేటివ్ బ్యాంక్ లు వెనుకబడి ఉన్నాయని, పురోగతి సాధించాలని కలెక్టర్ సంబంధిత బ్యాంక్ అధికారులను ఆదేశించారు..

పబ్లిక్, ప్రైవేట్ బ్యాంక్ ల్లో రెండు,మూడు బ్యాంకులు తప్ప మిగిలిన బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడంలో చాలా బాగా పురోగతి సాధించారని, అయితే టర్మ్ లోన్స్ ఇవ్వడంలో మాత్రం చాలా వెనుకబడి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, మత్స్య శాఖ, పశు సంవర్ధక, హార్టికల్చర్ శాఖల అధికారులు రైతులు, ఇతర లబ్దిదారులకు టర్మ్ లోన్స్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..కనీసం 50 మందికి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..




రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ల ద్వారా రుణాల మంజూరు కు సంబంధించి 13500 దరఖాస్తులు బ్యాంకులకు ఇవ్వగా, అందులో 6544 దరఖాస్తులు మాత్రమే మంజూరయ్యాయన, మిగిలినవి తిరస్కరించారని పశు సంవర్ధకశాఖ జెడి కలెక్టర్ ద ృష్టికి తీసుకువచ్చారు. దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను తెలియజేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా బ్యాంకర్లకు సూచించారు.. బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులతో ఒక వాట్సప్ గ్రూపును క్రియేట్ చేసి, గ్రూప్ లో పథకాల వారీగా ఆయా శాఖలకు చెందిన దరఖాస్తులు ఎన్ని మంజూరు అయ్యాయి, ఎన్ని తిరస్కరించారు, కారణాలు ఏంటి అని తెలియచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు..సిసిఆర్సి కార్డుదారులకు పంట రుణాలు ఇప్పించేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారులు కౌలు రైతులను బ్యాంక్ లతో టై అప్ చేసే విధంగా షెడ్యూల్ రూపొందించుకుని రుణాలు ఇప్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం, విశ్వకర్మ యోజన పథకాలకు సంబంధించిన దరఖాస్తులను డిసెంబర్ 31వ తేదీ నాటికి పరిష్కరించాలని, అదే విధంగా జనవరి 15వ తేదీ లోపు న పెండింగ్ లో ఉన్న ముద్ర లోన్ దరఖాస్తులను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు...

టిడ్కో గ ృహాలకు సంబంధించి బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న ప్రక్రియలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..

రైతుల ఆత్మహత్యలకు సంబంధించి ప్రిలిమినరీ రిపోర్ట్ కు, ఆత్మహత్యలకు గల కారణాలతో నివేదికను తనకు సమర్పించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..కూలీలతో అవసరం లేకుండా పంట కోత ల పనులు చేసే చిన్నచిన్న పరికరాలు ఏవి ఉన్నాయో వాటిని రైతులకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.

సిబిఆర్ఎస్ఈటిఐ ద్వారా వివిధ రంగాల్లో శిక్షణ ఇస్తున్న వారికి ఉపాధి కూడా కల్పించే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..

సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామచంద్ర రావు,నాబార్డ్ డిడియం సుబ్బా రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ గిరిధర్ బెహేర, కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్,జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు, లీడ్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా పోలీసులు




**గౌరవ రాష్ట్ర డిజిపి నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న...**

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపిఎస్ , పోలీసు అధికారులు.**

**కర్నూలు పల్లె వెలుగు** ..జాతీయ లోక్ అదాలత్ లో 7,913 కేసులను పరిష్కరించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా పోలీసులు.ఇటీవల ముగిసిన జాతీయ లోక్ అదాలత్లో అత్యధిక కేసులను పరిష్కరించుటలో ప్రతిభ కనబర్చిన కర్నూలు జిల్లా పోలీసులు.

డిసెంబరు 14న జిల్లాలో ముగిసిన జాతీయ లోక్ అదాలత్ లో రాష్ట్రంలోనే అత్యధిక కేసులను పరిష్కరించిన జిల్లాగా కర్నూలు జిల్లా పోలీసుశాఖ మొదటి స్థానంలో నిలిచిందని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ బుధవారం తెలిపారు. లోక్ అదాలత్ లో 7,913 కేసులను పరిష్కరించుటలో క్రియాశీలకంగా పని చేసిన జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్ , డిసిఆర్బి సిఐ గుణశేఖర్ బాబు, కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్, కర్నూలు త్రీ టౌన్ కానిస్టేబుల్ జాన్సన్, కర్నూలు తాలుకా కానిస్టేబుల్ తిక్కస్వాములను రాష్ట్ర డిజిపి సిహెచ్. ద్వారకా తిరుమలరావు ఈ రోజు డిజిపి కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషనలలో లోక్ అదాలత్ లో పరిష్కారానికి అర్హత కలిగిన కేసులను ముందుగా గుర్తించి, ఆయా కేసుల్లో ఫిర్యాదిదారులు మరియు కక్షిదారుల మధ్య సమన్వయం సాధించేందుకు క్షేత్ర స్థాయిలో చక్కని ప్రణాళితో పని చేసామన్నారు. న్యాయస్థానాల విలువైన సమయాన్ని ఆదా చేయడంతోపాటు, స్వల్ప వివాదాలు, క్షణికావేశం పై నమోదైన కేసుల్లో ఇరు వర్గాలను డిసెంబరు 14న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు ప్రవేశ పెట్టడంతో, న్యాయస్థానం ముందు హాజరై, ఇరువర్గాలు రాజీ పడినట్లుగా వెల్లడించడంతో 7,913 కేసులను



పరిష్కరించామన్నారు.

భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గారు పిలుపునిచ్చారు.

రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ మెగా లోక్ అదాలత్లో 17,138 కేసులు డిస్పోజ్ కాగా, వాటిలో కర్నూలు జిల్లా పోలీసులు 7,913 కేసులను డిస్పోజ్ చేసి, రాష్ట్రంలోనే కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచారని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఐపియస్ తెలిపారు. ప్రధమ స్థానంలో కర్నూలు జిల్లా, ద్వితీయ స్థానంలో విజయనగరం జిల్లా , త ృతియ స్థానంలో క ృషా? జిల్లాలు నిలిచాయి.ఈ కార్యక్రమంలో సిఐడి అడిషనల్ డిజి డా. రవిశంకర్ అయ్యాన్నార్, లా అండ్ ఆర్డర్ ఐజి సీహెచ్.శ్రీకాంత్, ఈగల్ ఐజి ఆకె రవిక ృష?, రైల్వే మరియు స్పోర్ట్స్ ఐజిపి కే.వి.మోహనరావు పలువురు ఉన్నతాధికారులు, ఇతర జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# పనులు కల్పించకపోతే చర్యలు తప్పవు.

**కొత్తపల్లి: డిసెంబర్ 18 పల్లె వెలుగు** పనులు కల్పించకపోతే చర్యలు తప్పవని సీఎల్ఆర్సీ కోర్స్ డైరెక్టర్ దాసు హెచ్చరించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో జాబుకార్డుకలిగి ప్రతి కుటుంబానికి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పకుండా పనులు కల్పించాలని సూచించారు. అడిగిన వెంటనే పనులు కల్పించకపోతే అటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులను హార్టికల్చర్ సాగువైపు మళ్లించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యానవన పంటలను కూడా రైతులు సాగుచేసుకొనేలా చూడాలన్నారు. వాటి సాగువల్ల రైతులకు కలిగే ప్రయోజాలను తెలియజేయాలన్నారు. కొత్తపనులను గుర్తించి కూలీలలకు ఇబ్బందులులేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓలు హరిక ృష?, రాజునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇది ఇలా ఉండగా మండలంలో 12 గ్రామపంచాయతీలు 19 మాజారా గ్రామాలు ఉన్నాయి. అందులో 9 గిరిజన గూడెలు కూడా ఉన్నాయి. మండలంలో మొత్తం 35వేల జనాభ ఉండగా సుమారు 7900 కుటుంబాలకు జాబుకార్డులు కలిగి ఉన్నారు. అయితే గత నాలుగు వారాల నుంని ఏ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా అధికారులు పనులు కల్పించకపోవడంతో ఆయా గ్రామాల నుంచి పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెల్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాలనుంచి ఉపాధికూలీలు వలసబాట పట్టారు. కుటుంబ సమేతంగా పొట్టచేతపట్టుకొని వలసలు వెలుతున్నారు.. పనులు కల్పించాల్సి అధికారులు మాత్రం సిబ్బందితో సమీక్షా సమావేశాలకు మాత్రమే పరిమితం అవ్వడం ఎంతో ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. అధికారులు పనులు కల్పించకపోవడం మూలంగానే స్వంత గ్రామాలు వదిలి వెళ్లాల్సింది వస్తుందని కొంతమంది కూలీలు కన్నీటీ పర్యాంతం అవుతున్నారు. జిప్పటికైనా అధికారుల సుప్తావస్తనుంచి మెల్కోని మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కల్పించాలని ఉపాధికూలీలు కోరుతున్నారు...



# కామ్రేడ్ వినోద్ మిశ్రా కు ఘన నివాళి



**నందికొట్కూరు డిసెంబర్ 18 పల్లె వెలుగు** నక్సల్ బరి భారతదేశం యొక్క అతి పెద్ద ప్రజా ఉద్యమం అని, కార్మికులు మరియు వ్యవసాయ కార్మికులు దళిత మరియు ఆదివాసుల శక్తి మరియు ఉత్సాహంతో దేశవ్యాప్తంగా వ్యాపించిన మహా ఉద్యమమని, నక్సల్ బరి తర్వాత దోపిడీ అన్యాయం లేని కొత్త సమాజ తీర్చిదిద్దడమే ధ్యేయంగా ఉద్యమించిన మహొన్నతనేత కామ్రేడ్ వినోద్ మిశ్రా ఏఐకేఎం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు కొనియాడారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలో సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ వినోద్ మిశ్రా 26వ వర్ధంతి వేడుకలు ఏఐకేఎం జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి ఎస్ నాగార్జున మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ వినోద్ మిశ్రా చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు షేక్షావలి, సామాన్యుడు భాస్కర్ గౌడ్, గౌండ సలాం, గఫూర్, మహిళలు ఎస్ బి బి, లక్ష్మీదేవి, వీణ భాయ్,చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బత్తిన శివ ప్రసాదరావు నియామకం



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 18 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాది బత్తిన శివ ప్రసాదరావు నియమితులయ్యారు రాష్ట్ర ప్రభుత్వం ఆయనను బుదవారం నియమించింది. ఆయన న్యాయవాద వ ృత్తి ప్రాక్టీస్ కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ , హైదరాబాద్ లో 1993వ సంవత్సరం మార్చి నెల 17వ తేదీన ఎన్రోల్మెంట్ చేయడం చేశారు. బత్తిన శివప్రసాదరావు స్వస్థలం దోర్నిపాడు మండలం రామచంద్రపురం గ్రామం. వారిది పూర్తి వ్యవసాయ కుటుంబం. అయన ఆళ్లగడ్డ కోర్టు లో 1998 వ సంవత్సరం నుండి న్యాయవాద వ ృత్తి లో ప్రాక్టీస్ చేస్తున్నారు. పలు రకాలైన సివిల్ , క్రిమినల్ కేసులను వాదించారు అంతే కాకుండా ఆళ్లగడ్డ సబ్ జైల్ ప్యానల్ అడ్వకేట్ గా 5 సంవత్సరాలు సేవలందించారు. ఆయన నియామకం పట్ల ఆళ్లగడ్డ నంద్యాల న్యాయవాదులు బత్తిన శివ ప్రసాదరావు కు అభినందనలుతెలిపారు న్యాయవాది వ ృత్తి జీవితంలో అంచలంచెలుగా ఎదుగుతూ . నేడు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాదులు తెలిపారు బాధితుల పక్షాన వాదిస్తూ వారికి న్యాయం చేయాలంటూ న్యాయమూర్తి తెలిపారు ఈ సందర్భంగా బత్తిన శివ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వం తనను ఏపిపి గా నియమాకానికి సంపూర? సహకారాలు అందించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ టిడిపి సీనియర్ నాయకుడు మద్దూరి బార్గవరామ్ నాయుడుకు తెలుగుదేశం యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇంతకాలం తనకు వ ృత్తిలో చేదోడు వాదోడుగా నిలిచిన మిత్రబ ృందం నకు క ృతజ్ఞతలు తెలిపారు.

## కంట్రోల్ తప్పి బిల్డింగ్‌పై కుప్పకూలిన విమానం..

**ట్రైనీ పైలెట్, ఒక ప్యాసింజర్ మృతి**

**రోడ్డుపై వెళుతున్న వాహనాల డాష్ కెమెరాల్లో రికార్డైన దృశ్యాలు**

**అమెరికాలోని హవాయి రాష్ట్రంలో ఘటన**




అమెరికాలోని హవాయి రాష్ట్రంలో షాకింగ్ ఘటన జరిగింది. ఒక శిక్షణా విమానం నియంత్రణ కోల్పోయి హొనోలులు ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఉన్న ఓ బిల్డింగ్‌పై కుప్పకూలింది. 'సెస్నా 208 కారావాన్' అనే ప్యాసింజర్ విమానం కంట్రోల్ తప్పి ఎత్తును కోల్పోయిందని, ఖాళీగా ఉన్న ఓ భవనంపైకి దూసుకెళ్లిందని అధికారులు వెల్లడించారు. ఈ దుర్ఘటనలో 22 ఏళ్ల ట్రైనీ పైలట్ హిరమ్ డిఫ్రైస్, ప్రెస్టన్ అనే ప్యాసింజర్ మ ృతి చెందారని తెలిపారు.

కాగా, విమానం కూలుతున్న ద ృశ్యాలు రహదారిపై వెళుతున్న వాహనాల డాష్ బోర్డు కెమెరాల్లో రికార్డయ్యాయి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఆ తర్వాత పొగలు కమ్ముకోవడం వీడియోల్లో కనిపించింది.

అగ్నిమాపక విభాగం సిబ్బంది, పోలీసులు, ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. విమానంలో ఇద్దరు మినహా ఇంకెవరూ చనిపోలేదని వెల్లడించారు. ఈ ప్రమాదంపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) దర్యాప్తు ప్రారంభించింది.





# కిసాన్ మేళాను" ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి





**-ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాలు, పంట సాగులో కొత్త మెళకువలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి రైతులు అందిపుచ్చుకోవాలి**

**-భవిష్యత్తులో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరుగుతుందన్న మంత్రిలి**

**-ఆకట్టుకున్న వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలు**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 18 పల్లె వెలుగు ):మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంట సాగులో నూతన విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి అందిపుచ్చుకొని రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం మైదానంలో ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నేడు నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా మైదానంలో నిర్వహించిన "కిసాన్ మేళా" కార్యక్రమాన్ని మంత్రులు, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా తదితరులు జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఏడిఆర్ఆర్ డా. ఎం జాన్సన్, ఆచార్య ఎన్ జి రంగా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శారదా జయలక్ష్మి దేవి, బోర్డు మాజీ సభ్యులు భగీరథ చౌదరి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక దిగులు సాధించాలని ఆకాంక్షించారు. తూర్పు ప్రాంతంలో ఎన్నో కాలువలు ఉన్నాయని మన ప్రాంతంలో కేసీ కెనాల్ మాత్రమే ఉండేది అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఎస్ఆర్బిసి, తెలుగు గంగ, బానకకచర్ల తదితర సాగునీటి ప్రాజెక్టులకు పునాది వేసి రాయలసీమ ప్రాంతానికి నీళ్లు అందించి సస్యశ్యామలం చేశారన్నారు. జిల్లాలో రైతుల కోసం ఏర్పాటుచేసిన ఆగ్రో, షుగర్ ఫ్యాక్టరీలు అంతరించి ఉపాధి లేకుండా చేశాయన్నారు. గతంలో ఐదు లక్షల ఎకరాలు పత్తి పండించే రైతులు నేడు లక్ష ఎకరాలకు పరిమితమై ఉన్నారని ఇందుకు గల కారణాలను అన్వేషించాలని మంత్రి పేర్కొన్నారు. అలగనూరు ప్రాజెక్ట్ పూర్తి అయితే 40 టీఎంసీ లనీరు నిల్వ ఉంటుందని, అలాగే పోలవరం పూర్తయితే శ్రీశైలం వాటర్ ను పుష్కళంగా మనమే వాడుకోవచ్చని మంత్రి తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం బాధాకరమని, రైతుల పంటలకు గిట్టుబాటు కల్పించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం గురించి పూర్తి అవగాహన ఉన్న, నిత్యం పొల్లాల్లో ఉండే రైతన్నలకు తాము కొత్తగా వ్యవసాయంలో మెళుకువలు చెప్పే పరిస్థితి ఉత్పన్నం కాదన్నారు. తాము కూడా రైతు కుటుంబం నుంచే వచ్చామని, చిన్నతనంలో మా తల్లిదండ్రులుకు వ్యవసాయ పనుల్లో సాయపడేవాళ్లమన్నారు.. అయితే నేడు కాలం మారిందని అందుకనుగుణంగా.. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అధిక దిగుబడి ఇచ్చే నూతన వంగడాలు, పంటల సాగులో సరికొత్త విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటివి చూసి రైతులు కూడా నూతన వ్యవసాయ విధానాలకు అలవాటు పడాలన్నారు. శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడి సాధించే.. శనగ, కొర్రలు, ప్రొద్దు తిరుగుడు, మొక్క జొన్న వంటి నూతన వంగడాలను ఆవిష్కరిస్తున్నారని వాటిని అందిపుచ్చుకోవడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. సాంకేతికతను, నూతన వంగడాలను ఉపయోగించి, వ్యవసాయంలో మెరుగైన పలితాలు సాధించవచ్చన్నారు. ఇప్పటికైనా రైతులు తమ ఆలోచన విధానం మార్చుకోవడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక పంట దిగుబడులు సాధించే విధంగా ఆధునిక వ్యవసాయ విధానాలను అవలంభించాలని మంత్రి పిలుపునిచ్చారు.లి

భూపరీక్షలు (సాయిల్ టెస్టింగ్) చేసినప్పుడు, పంట మార్పిడి అవసరమని, తరచుగా ఒకే పంటను వేయడం, ఎరువులు వినియోగం ఎక్కువ కావడం వల్ల భూసారం తగ్గిపోతుందన్నారు. నేడు మార్కెట్ లో ఒక పంటకు రేటు ఎక్కువ ఉందని తెలిస్తే అందరూ అదే పంటను వేయడం వంటి కారణాలతో ఆ పంట ఉత్పదాకత పెరిగి, దిగుబడి వచ్చే నాటికి ఆ పంటకు మార్కెట్ లో డిమాండ్ తగ్గడంతో రైతుకు గిట్టుబాటు ధర అందని పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి పంటలను సమతుల్యం చేసుకోవాల్సిన బాధ్యత కూడా రైతులపై ఉంటుందన్నారు. నేడు వ్యవసాయానికి కూలీల కొరత కూడా తీవ్రంగా వేధిస్తోందని, కూలీ ఖర్చులను తగ్గించుకోవడానికి, నేడు యాంత్రీకరణను పెంచుకోవడం ఒక్కటే మార్గమన్నారు. ప్రభుత్వం కూడా సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను కూడా అందిస్తోందని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సదస్సు ద్వారా.. వ్యవసాయ రంగంలో రానున్న రోజుల్లో డ్రోన్ ల వినియోగం మరింత పెరగనుందన్నారు. డ్రోన్ ల ద్వారా స్ప్రే చేయడం వంటివి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ హబ్ ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగంలో వచ్చిన వినూత్న పరికరాలను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా రైతులు మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కూడా పోలవరం నిర్మాణం పూర్తయితే, రాయలసీమ సస్యశ్యామలం అవుతుందనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నదుల అనుసంధానానికి తెరతీశామన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వాలనే ఆలోచనతో త్వరలో మరిన్ని ప్రాజెక్టులు పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో నీరు %--% చెట్టు అనే కార్యక్రమం చేపట్టడం ద్వారానే నేడు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూగర్ జలాలు పెరగడానికి ప్రధాన కారణమన్నారు. మాది రైతు ప్రభుత్వం.. రైతులకు అండగా ఎప్పుడూ మా ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా రైతు కార్మికులు, రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు తన ద ృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.. అలాగే స్థానికంగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రైతు బిడ్డగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో 5.9 లక్షల ఎకరాలు సాగునీటి కాలువల కింద సాగవుతున్నాయని... రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని అందుకు అనుగుణంగా పంటలు వేసుకొని మంచి దిగుబడులు సాధించాలన్నారు. ఎరువులు మోతాదుకు మించి వినియోగించడం వల్ల భూములు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. రైతులు అనురాధనా పద్ధతులను అవలంబించి మిశ్రమ పంటలు వేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. పండిస్తున్న చిరుధాన్యాలకు వ్యాల్యూ ఎడిషన్, ప్యాకింగ్ మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 70 వేల హెక్టార్లలో ఒకే సెనగ పంటకు పరిమితమై మిగిలిన 9 నెలల కాలం వ ృధాగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను మోటివేట్ చేయాలన్నారు. ప్రతి కుటుంబం ఉపాధి పరిశ్రమగా మారాలని కలెక్టర్ తెలిపారు. అధునాతన పద్ధతులను అందిపుచ్చుకొని చక్కటి వ్యవసాయం చేసే సత్తా రైతుల్లో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.

అంతకుముందు కిసాన్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తులను, ఏర్పాటు చేసిన స్టాళ్లను సైతం మంత్రులు, కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కిసాన్ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల నుంచి రైతులు పండించి తీసు కొచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు భళా అనిపిం చాయి. అనంతరం వ్యవసాయంలో నూతన ఆవిష్కరణల కోసం క ృషి చేసిన శాస్త్రవేత్తలు, పరిశోధకులకు మంత్రుల చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.





# స్వరా?ంధ్రప్రదేశ్ - 2047 విజన్ గా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకెళ్దాం



మహానంది డిసెంబర్ 18 పల్లె వెలుగు స్వరా?ంధ్రప్రదేశ్ - 2047 విజన్ అనుగుణంగా పక్కా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకెళ్దామని ఎంపీడీవో మహబూబ్ దౌల,ఆర్డబ్ల్యుఎస్ఏఈ పవన్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో రెండవ రోజు ఎల్ఎస్డిజిఎస్ పై అధికారులకు,ప్రజాప్రతినిధులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.వారు మాట్లాడుతూ మహానంది మండలంలో నీటి నిల్వలు పెంచుకునే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని ముందుకెళ్దాం అన్నారు.జలజీవన్ మిషన్ కింద వెలుగోడు రిజర్వాయర్ నుంచి మహానందికి నీటిని తీసుకొచ్చే విధంగా డిపిఆర్ రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఇంటి ఆవరణలో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకొని,నీటి వ ృథాను అరికట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,పంచాయతీ సెక్రెటరీలు,గ్రామ సచివాలయ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# బ్రేకర్ ను ప్రారంభించిన ఇంజనీర్ సుధాకర్



పల్లె వెలుగు డిసెంబర్ 18 డోన్ మండలం కొచ్చెరువు గ్రామంలో సబ్ స్టేషన్ నందు గ్రామానికి నూతనంగా ఏర్పాటు చేసిన బ్రేకర్ ను నంద్యాల సుపరిండెంట్ ఇంజనీర్ సుధాకర్ బుధవారం ప్రారంభించారు. దీనివలన కొచ్చేరువు గ్రామానికి 24 గంటలు కరెంటు ఉంటుందని చెప్పారు. అలాగే సబ్ స్టేషన్ లో రైతులతో సమావేశం నిర్వహించారు.రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే స్థానికంగా ఉండే సిబ్బందికి గాని ఏఈకి గాని తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ శ్రీనివాసరెడ్డి, డి ఈ ఈ లు నాగేంద్ర, గురులింగాచారి, ఏ. ఈ నాగేశ్వర రెడ్డి, సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.



# ఆలయ ఉద్యోగులు ప్రవర్తన నియమావళి పాటించాలి



మహానంది డిసెంబర్ 18 పల్లె వెలుగు మహానంది దేవస్థానంలో విధులు నిర్వహించే రెగ్యులర్,ఏజెన్సీ సిబ్బంది తప్పనిసరిగా తెల్లచొక్కా,తెల్ల పంచ ధరించాలని మహానంది ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు సిబ్బంది అందరూ నుదుట తిలక ధారణతో విధులకు హాజరు కావాలన్నారు.విధుల్లో ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డులను తప్పకుండా ఉంచుకోవాలన్నారు.భక్తులతో మర్యాదగా మెలగాలని సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959